కథ

"బాబూ, సూర్యం! వాకింగ్‌కి వెళ్తున్నా. లేచి తలుపేసుకో..."

బయట ఇంకా చీకటిగానే వుంది. వాతావరణం చల్లచల్లగా హాయిగా వుంది. ఎక్కడో ఒంటరి కోకిల ఉండుండి మత్తుగా కూస్తోంది. అప్పుడు టైమ్ నాలుగున్నర!

తండ్రి పిలుపు విని బెడ్‌రూంలో భార్య బాహుబంధంలో యిరుక్కున్న సూర్యం కొద్దిగా ఒత్తిగిలి తనచుట్టూ బిగించివున్న భార్య చేతిని, కాలునీ విడిపించుకున్నాడు.

# రెండో పథకం

**ప్రఫుల్లచంద్ర**



"బాబూ సూర్యం!"

"ఈ ముసిలోడొహటీ! ఇంతరాత్రివేళ వాకింగ్ ఏమిటి?" గొణుక్కుంటూ పక్కకి జరిగింది మంజు. "ఊఁ" అని భార్యని గద్దిస్తూ లేచాడు సూర్యం. అతడు బెడ్‌రూంలోంచి బయటకు రాగానే గుమ్మం వద్దనున్న రామయ్య బయటకు నడిచాడు.

తండ్రి వెళ్లగానే తలుపేసుకొని బెడ్‌రూంలోకి వచ్చిన సూర్యం భార్యని మందలిస్తూ "నాలాంటి మొగుడ్ని నీకిచ్చినందుకైనా మా డాడీవట్ల నువ్వు కృతజ్ఞతగా ఉండాలోయ్" అన్నాడామెను దగ్గరగా లాక్కుంటూ.


"నిజమే" అందామె భర్తకు మరింతగా హత్తుకుపోతూ.

స్వతహాగా మంజు మంచిదే. అయితే నెలకొకసారి వచ్చే మంగమ్మ హితబోధల ప్రభావం పనిచేస్తున్న నాలుగురోజులూ అమె మనసు మారిపోతూ వుంటుంది. మామగారికి వినిపించీ వినిపించనట్టు గొణగడం, పెడసరంగా మాట్లాడ్డం, అవమానించడం మొదలుపెడుతుంది. ఆయన కొడుక్కి చెప్పుకోడన్న ధీమాతో ఒక్కోసారి రెచ్చిపోతూ ఉంటుంది.


మంగమ్మ మరెవ్వరో కాదు, మంజుని స్వయంగా కన్నతల్లి!

మెత్తమెత్తగా కనిపించినా అత్త అత్తే, మామ మామే. కోడల్ని కాల్చుకుతినే గుణం మారదు. ఇప్పుడు కాకపోయినా మరికొంత కాలానికైనా మామగారి నిజ స్వరూపం బయటపడుతుంది. నీకు అత్తలేదు. సగం బ్రతికిపోయావ్. మామగార్ని హద్దుల్లో ఉంచు. లేకుంటే నెత్తెక్కుతాడు. పక్కింటి నారాయణని చూడు. కోడల్ని ఎలా తింటున్నాడో! ఇలా సాగిపోతూ వుంటుంది మంగమ్మ

## సల్మాన్ పెళ్లి!



అవునట. కత్రీనాకైఫ్ అనే కొత్తవమ్మాయితో ప్రేమాయణం సాగిస్తున్న బాడీఖాన్. ఆమెతో తనను పెళ్లాడమని అడిగితే రక్కున తలూపిందట. అంతే సల్మాన్ కుటుంబసభ్యులు కూడా కత్రినను సాదరంగా తమ కుటుంబంలోకి ఆహ్వానించారట. ఇహనేముందీ. ఇద్దరూ చెట్టపట్టాలేసుకుని లండన్ వెళ్లారట షాపింగ్‌కు. వదలకుండా చేతులు పట్టుకుని లండన్ వీథులన్నీ తామే అయి తిరిగారట. "వాళ్ల పెళ్లి కనుక జరిగిపోతే. వివేక్ ఒబెరాయ్. ఐశ్వర్యల ముఖాలు చూడాలి" అని కూడా అనుకుంటున్నారు.



హితబోధ. నాలుగు రోజులక్రితం ఆమె ఇచ్చిన డోసు ప్రభావం ప్రస్తుతం మంజులో తగ్గుముఖంలో వుంది.

నాలుగున్నరకు వాకింగ్‌కి వెళ్లే రామయ్య ఐదున్నరకల్లా వచ్చేస్తాడు. ఇంక అందరూ బిజీ కాలకృత్యాలూ, కాఫీ, టిఫిన్, వంట. తొమ్మిదిన్నరకు క్యారేజీ తీసుకొని సూర్యం ఆఫీసుకి వెళ్లిపోయాక మంజు వంటిల్లు చక్కబెట్టి టీవీకి అంకితం అయిపోతుంది. రామయ్య తన గదిలో పత్రికలూ, పేపర్లూ చదువుకుంటూ, వాటికి ఉత్తరాలూ, వ్యాసాలూ రాస్తూ కూర్చుంటాడు.

కాని ఆ రోజు మాత్రం సూర్యం ఆఫీసుకి వెళ్లిపోయాక రామయ్య తన గదిలోకి వెళ్లలేదు. కిచెన్‌లో మంజు స్టౌ శుభ్రం చేస్తోంటే తను సింక్ వద్ద ప్లేట్లు కడుగుతూ - "అమ్మా, మంజూ! మా ఆఫీసులో వచ్చే సమస్యల్ని చర్చల ద్వారా నేనే పరిష్కరించేవాడిని. అందుకే అందరికీ నేనంటే గౌరవం. ఆఫీసర్లు కూడా నాకెదురు చెప్పేవారే కాదు. మనసులో మాట స్పష్టంగా బయటకు చెప్పుకుంటే సమస్యలవే పరిష్కారం అవుతాయని నా నమ్మకం." అని, కాసేపాగి "నా వల్ల నీకేమయినా ఇబ్బందిగా వుందా తల్లీ?" మృదువుగా అడిగాడు.

"అబ్బే. అదేం లేదంకుల్!" అంది మంజు. ఆమె వెనక్కి తిరిగి వుంది. ముఖం కనిపించడం లేదు కానీ స్వరంలో కాస్తంత కంగారు, కాస్తంత మొహమాటం.

కడిగిన ప్లేట్లు ఒక్కొక్కటే గుడ్డతో తుడుస్తూ "మీ పెళ్లి కాగానే వృద్ధాశ్రమానికి పోదామనుకుంటే మీరే వెళ్లనివ్వటం లేదు. మిమ్మల్ని డిస్టర్బ్ చెయ్యకుండా బయట తాళం వేసుకొని వాకింగ్‌కి వెళ్తానంటే ఒప్పుకోలేదు. అసలు నీ బాధ ఏమిటమ్మా?" రామయ్య స్వరం మరింత మృదువుగా వినిపించింది.

తన సమస్య ఏమిటో తనకే తెలియనట్లు మౌనంగా ఉండిపోయింది మంజు.

"మరో పాతికేళ్లు బ్రతికేసి నిన్ను ఇబ్బంది పెట్టాలని కాదమ్మా నేను వాకింగ్ చేస్తున్నది. పనీపాటూ లేకుండా ఇంట్లో పడివుంటే కీళ్లూ, కాళ్లూ స్వాధీనం తప్పి రోగాలొచ్చే వయస్సు నాది. రోగాలొస్తే మీరంతా సేవలు చేయాలి. డబ్బు ఖర్చు. అదంతా లేకుండా అనాయాస మరణం కోసమే నా వాకింగ్."

ఆ స్వరంలోని మృదుత్వాన్నింక భరించలేకపోయింది మంజు. గిరుక్కున వెనక్కి తిరిగి ఆయన కాళ్లమీద పడి "సారీ, అంకుల్! మా అమ్మ సలహాలు విని దయ్యం పట్టినట్టు ప్రవర్తించి అవమానించాను" అంది ఏడుస్తూ.

ఆమెను లేవదీసి తల నిమురుతూ "నేనిక్కడ ఉండడం మీ అమ్మగారికీ, నీకూ ఇష్టం లేదని నాకు తెలుసు. ఇష్టంలేని వాళ్లతో సహజీవనం నాకూ కష్టమే. వృద్ధాశ్రమానికి వెళ్లనివ్వటం లేదని ఒక పథకం ఆలోచించాను. తీర్థయాత్రలకంటూ బయలుదేరి మార్గమధ్యంలో చనిపోయినట్టు అబ్బాయికి... తెలియజేద్దామనుకున్నాను. కానీ నాతోబాటు నా పెన్షన్ ఖాతా బదిలీ చేయించుకోవాలి. దాన్నిబట్టి అబ్బాయి నా ఉనికి తెలుసుకోవచ్చు. దీనికంతకూ నువ్వే కారణం అని వాడు గ్రహిస్తే మీ సంసారమే కూలిపోవచ్చు." అని కాసేపాగి "ఆ పథకానికి స్వస్తి చెప్పి రెండో పథకం కూడా ఆలోచించి పెట్టుకున్నా." అన్నాడు గంభీరంగా.

మామగారి మాటలు కొరడా దెబ్బల్లాగా ఛెళ్లు ఛెళ్లున తగులుతున్నాయి. ఆపుకుందామన్నా ఆగని కన్నీరు. ఆయన తుడిచిపెట్టిన ప్లేట్లు అలమరాలో సర్దుతూ ముఖం చాటు చేసుకుంది మంజు.

"హృదయం యాపిల్‌పండులాంటిది తల్లీ! ఒకచోట కుళ్లడం ప్రారంభిస్తే క్రమంగా పండంతా కుళ్లిపోయి ఎవరికీ పనికిరాకుండా పోతుంది. చెడ్డ ఆలోచనలతో హృదయాన్ని కుళ్లిపోనివ్వకు మంజూ! ఎవరికీ అక్కరలేకుండా పోతావ్. నేనెలాగూ వెళ్లిపోవాలనుకుంటున్నాను. అబ్బాయికి అనుమానం కలగకుండా నన్ను సాగనంపే పథకం మీ అమ్మగారూ, నువ్వూ ఆలోచించండి. లేకపోతే నా రెండో పథకం ఉండనే వుంది. ఈలోగా నన్ను కాస్త ప్రశాంతంగా ఉండనివ్వు. పెద్దవాళ్లని సూటిపోటీ మాటలతో అవమానించడం సంస్కారం కాదు, మానవత్వమూ కాదు" గంభీరంగా అని చకచకా తన గదిలోకి వెళ్లిపోయాడాయన.

తల పట్టుకొని అలమరా వద్దనే కూలబడిపోయింది మంజు.

ఆమె మనసంతా అతలాకుతలం! హృదయాంతరాళంలో అట్టడుగున ఏదో మూల ఆమెకు తెలుసు మామగారి మంచితనం. నిజానికి తన తల్లిదండ్రులకంటే ఆయన ఎన్నో రెట్లు గొప్పవాడనీ తెలుసు. అలాంటి భర్త, ఇలాంటి మామగారు లభించినందుకు తన డబుల్ అదృష్టాన్ని అందరూ పొగడుతూంటారు. తనకూ గర్వంగానే వుంటుంది.

కట్నం లేదు. లాంఛనాలంటూ వేధింపులూ లేవు. పెళ్లి ఏర్పాట్లలో ఎన్ని అవకతవకలు జరిగినా సర్దుకుపోయిన గొప్ప మనసు ఆయనది. పైగా పెన్షన్‌లో వెయ్యి రూపాయలు తన ఖర్చులకోసం వుంచుకొని మిగిలిన మూడువేలు కొడుక్కి కాక కోడలికే ఇచ్చే ఔదార్యం ఆయనది. రోజూ మార్కెట్‌కి వెళ్లి కూరగాయలూ పచారీ సామాను తెచ్చిపెట్టడమేకాక వంటలోను, అంట్లు తోమడంలోనూ సాయం చేస్తాడాయన. కోడలిమీద ఆంక్షలెప్పుడూ పెట్టలేదు.

అలాంటి మహానుభావుడి మీద అమ్మకెందుకో నమ్మకం లేదు. అదంతా నటన అంటుంది. ముందుముందు గోతిలో తోస్తాడంటుంది. ఇలాంటి నయవంచకులు నాకింతమంది తెలుసు. తియ్యని వేపపండు ఉండొచ్చుగాని మంచి అత్తమామ

ఉండరని అమ్మ విశ్వాసం. అమ్మ వివేకంమీద మంజుకెంతో గురి. అమ్మ తప్పు చెయ్యదు, చెప్పదు అని మంజు నమ్మకం.

ఆమె హృదయపు కోర్టులో ఇద్దరు మంజులు. తెల్లచీర కట్టుకున్న మంజు మామగారివైపు, నల్లచీర కట్టుకున్న మంజు అమ్మవైపు వకాలత్ తీసుకొని వాదిస్తోంటే ఆమె హృదయం అల్లకల్లోలం అయింది. అయితే చివరకు తెల్లచీర మంజుదే తాత్కాలిక విజయం!

***

వారంరోజుల పాటు మంజు మామగారిని ఆదరాభిమానాలతో చూసుకున్న తర్వాత మంగమ్మ వచ్చి పడిందా యింటికి. ఇంక షరా మామూలే.

పన్నెండు గంటలకల్లా అన్నం వడ్డించి మామగారిని పిలవడం మంజు అలవాటు. కాని ఆ రోజు ఒంటిగంట దాటినా పిలుపు రాలేదు. బెడ్‌రూం బయట ఓ పావుగంట తచ్చాడి "అమ్మా, మంజూ!" అని పిలిచాడు రామయ్య.

మంజు బయటకు రాలేదు గాని మంగమ్మ వచ్చింది. "మా భోజనం అయింది అన్నయ్యగారూ! మీకోసం డైనింగ్‌రూంలో వడ్డించి ఉంచాం" అంది.

వెళ్లి చూశాడు. టేబుల్ మీద విస్తరిలో అన్నం, కూరలూ వున్నాయి. వడ్డించి ఎంతసేపయిందో గాని అన్నంచుట్టూ చీమలు చేరాయి.

వెనకనే వచ్చిన మంగమ్మ "చీమలే కదా అన్నయ్యగారూ! తీసి పారేసి అన్నం తినేయ్యండి. అబ్బబ్బా, ఇంటినిండా వెధవ చీమలు" అంటూ మంచినీళ్లు తాగి వెళ్లిపోయింది.

అక్కడ రెండు నిమిషాలు అలాగే నిలబడిపోయిన రామయ్య నెమ్మదిగా బయటకు వెళ్లి సెంటర్‌లో అరడజను అరటిపళ్లు కొని తెచ్చుకొని తిన్నాడు.

మధ్యాహ్నాలు ఎవరిమట్టుకు వారే అయినా, రాత్రులు మాత్రం అందరూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ భోజనం చెయ్యడం అలవాటు. టేబుల్ చుట్టూ అందరూ కూర్చున్నారు. మంజు వడ్డిస్తున్నా ఆమెకు భయం భయంగా వుంది. మామగారు మధ్యాహ్నం భోజనం సంగతి కొడుక్కి చెబుతారేమోనని. వద్దంటున్నా వినకుండా అమ్మచేసిన ఘనకార్యం అది. ఆమెకు అమ్మమీద కోపంగా వుంది. మామగారి వైపు చూడలేకపోతోంది.

"మధ్యాహ్నం భోజనంతో కడుపు నిండిపోయింది. ఆకలిగా లేదు. నాకు వడ్డించకమ్మా" అన్నాడు రామయ్య.

మంజు గుండె జారిపోయింది. ఈయన నిరాహారదీక్ష ప్రారంభించి గుట్టు రట్టు చేయడు కదాని భయం. దీనంతటికీ కారణం అయిన అమ్మవైపు కొరాకొరా చూసింది మంజు. ఆమె తలవంచుకొని వుంది. కాస్తంత అయినా తినమని సూర్యం తండ్రిని బ్రతిమాలాడుగాని ఆయన వినలేదు.

వడ్డన అయాక తను కూడా కూర్చోబోతుండగా మంజుని పిలిచాడు రామయ్య. ఆమె రాగానే పదివేలు చేతిలో పెట్టి "మంజూ! రేపు అమ్మాయి వస్తుంది. తనూ, నువ్వూ ఈ పదివేలు తీసుకోండి. ఇంతకన్నా మిగల్చలేకపోయానమ్మా" అన్నాడు. ఆ స్వరం వింటూనే ఒణికిపోయింది మంజు ఇదీ అని స్పష్టంగా తెలియని బరువు ఉందా స్వరంలో. "డాడీ రేపు అక్క వస్తోందా! నాకు తెలియదే, అయినా ఏమిటిది డాడీ! మీ కోసం దాచుకున్న డబ్బు వాళ్లకిచ్చేయడం ఏమిటీ!" ఆశ్చర్యంగా అడిగాడు సూర్యం.

"నాకు డబ్బెందుకురా!" గలగలా నవ్వేశాడాయన. ఆ నవ్వు బోలుగా వుంది.

**ఫాషన్ తలకెక్కితే?**

ఇలాగే వుంటుంది. ముఖానికి రంగులేసుకుని ఆ మధ్య కొందరు అమెరికాలో ఊరేగింపులు జరిపారు. ఇప్పుడు ఇట్లాంటి ఫాషన్ షో ఒకటి చేసుకుంటున్నారు. కాదేదీ కవిత కనర్హం అననే అన్నాడుగా మహాకవి. మరి ఫాషన్‌కు మాత్రం అనర్హమైంది వుంటుందంటారా?



"అక్క రేపు వస్తుందా డాడీ! ఎందుకు?... ఉత్తరం రాసిందా? ఫోన్ చేసిందా?" ఆత్రంగా ఆశ్చర్యంగా మళ్లీ అడిగాడు సూర్యం.

"ఉత్తరం లేదు, ఫోనూ లేదు. కానీ నాకు తెలుసు, తను రేపు వస్తుంది" విచిత్రంగా వుందాయన స్వరం.

మర్నాడు అలవాటుగా నాలుగున్నరకు వాకింగ్‌కు బయలుదేరుతున్న రామయ్య ఆగి, చటుక్కున సూర్యాన్ని కౌగలించుకొని ఆప్యాయంగా తల నిమురుతూ "వెళ్తున్నాను బాబూ! తలుపేసుకో" చక చకా బయటకు నడిచాడు.

దిగ్భ్రాంతిగా చూస్తుండిపోయాడు సూర్యం. నాన్నగారికి ఏమయింది? ఏమిటి ఈ వింత ప్రవర్తన! అతనికేమీ అర్థంకావడంలేదు. బెడ్ రూంలోకి వెళ్లకుండా అలాగే సోఫాలో కూలబడ్డాడు.

భర్త ఎంతకూ రాకపోవడం గమనించి బెడ్‌రూంలోంచి బయటకొచ్చిన మంజూ సోఫాలోని భర్తను చూసి "అలా వున్నారేమిటీ? ఏమైందండీ?" ఆత్రంగా అడుగుతూ ప్రక్కనే కూర్చుంది. రాత్రి భోజనాలప్పుడూ, ఇప్పుడూ తండ్రి వింత ప్రవర్తన గురించి సూర్యం అనుమానంగా చెబుతూ ఉండగానే - ఫోన్ ఘొల్లుమంది.

రామయ్యతోబాటు వాకింగ్‌కి వెళ్లిన పక్కింటి నారాయన గోడుగోడున విలపిస్తూ చెబుతున్నాడు. "మీ డాడీ... లారీ ... యాక్సిడెంట్...."

"డాడీ!" కెవ్వున అరుస్తూ పరుగు అందుకున్నాడు సూర్యం యాక్సిడెంట్ స్థలానికి.

"ఏమిటే?! యాక్సిడెంటా? ముసిలోడు చచ్చాడా? శని విరగడయింది!" నవ్వడం మొదలు పెట్టింది ఆ గదిలోనే ఒక పక్క పడుకున్న మంగమ్మ ఆ హడావుడికి లేచి.

సింహినిలాగ లంఘించి అమ్మ చెంప ఛెళ్లు మనిపించింది మంజు. "దేవుడు మరణిస్తే నీకు నవ్వొస్తోందా, రాక్షసీ?" గర్జిస్తూ ఆమెను బలంగా నెట్టేసి మామగారి గదిలోకి పరుగున వెళ్లింది.

ఆయన పత్రికలకు రాసే ఉత్తరాలూ, వ్యాసాలూ చదవడం ఆమెకు అలవాటే.

బీరువాలోని ఫైలులో మొదటే ఆయన రాసిన పోస్ట్ చేయని ఉత్తరం ఉంది.

"ఆత్మహత్య ఏ సమస్యనూ పరిష్కరించదని వాదించేవాడిని. కానీ ఒక్కొక్కసారి అదికూడా ఒక పరిష్కారమే".

ఆ ఉత్తరాన్ని చదువుతూనే కుప్పకూలిపోయింది మంజు. ■